

ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

## విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

- విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీ నాయకుల ఆందోళన
- అరెస్ట్ చేసిన పోలీసులు
- తల్లిదండ్రుల ఫిర్యాదుతో వార్డెన్‌పై కేసు నమోదు

నర్సంపేట, జనవరి 7: ప్రైవేట్ హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందిన ఫార్మసీ విద్యార్థి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు, వివిధ పార్టీల నేతలు డిమాండ్ చేశారు. విద్యుదాఘాతంతో జయముఖి ఫార్మసీ కళాశాలలో ఫార్మా-డీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కొండల్‌వాడి అవినాష్‌రెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం పట్టణంలోని పోస్టుమార్టం గేటు వద్ద ఏబీవీపీ, పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్‌తోపాటు వివిధ పార్టీల నాయకులు ధర్నా చేశారు. ముగ్దుంపురం జయముఖి కళాశాల విద్యార్థులు మద్దతు తెలిపారు. ప్రైవేట్ హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం వల్లే విద్యార్థి మృతి చెందాడని ఆరోపించారు. నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి, ఎస్సైలు, పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. అనంతరం మృతుడి తల్లిదండ్రులు కొండల్‌వాడి దత్తారెడ్డి-లక్ష్మి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వార్డెన్ వివేక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేశ్‌రెడ్డి తెలిపారు.

### నోరు పారేసుకున్న నర్సంపేట ఏసీపీ

నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ నోరు పారేసుకున్నారు. అవినాష్‌రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాలకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న వారిపై ఏసీపీ పోలీస్ ప్రతాపం చూపించారు. సహనం కోల్పోయిన ఏసీపీ మాటలకు అక్కడున్న వారంతా ఖంగుతిన్నారు. విద్యార్థి సంఘాల నాయకులపై ఉన్న కోపాన్నంతా అవినాష్ బంధువులు, కుటుంబ సభ్యులపై వెళ్లదీశారు. ఒక్కసారిగా ఆయన బూతు పురాణం మొదలు పెట్టడంతో విలేకరులు ఆ దృశ్యాలను కెమెరాలో బంధించారు. వెంటనే తేరుకున్న ఏసీపీ విలేకరుల వద్దకు వచ్చి దృశ్యాలను తొలగించాలని వేడుకున్నాడు. పోలీస్ సిబ్బంది ఒకదశలో విలేకరుల సెల్‌ఫోన్లు, కెమెరాలు లాక్కునే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో జర్నలిస్టులు అడ్డు చెప్పడంతో నిమ్మకుండి పోయారు. విద్యార్థి సంఘాల నాయకులు, పలు పార్టీల నేతలను అరెస్టు చేసి ఖానాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత అవినాష్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

### బైలాలపై అవగాహన తప్పనిసరి

ఖిలావరంగల్, జనవరి 7: సెర్ప్ ఉద్యోగులకు బైలాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని డీఆర్డీఏ కౌసల్యాదేవి సూచించారు. డీఆర్డీఏ సమావేశ మందిరంలో మండల కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లకు మంగళవారం ఆమె నూతన బైలాలపై ఒకరోజు శిక్షణ ఇచ్చారు. సెర్ప్ ఉద్యోగులకు బైలాలో పొందుపరిచిన నిబంధనలపై అవగాహన కల్పించిన తర్వాతే వీవో, మండల ప్రతినిధుల ఈసీ, ఓబీ ఎన్నికలు జరపాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో రేణుకాదేవి, మునిగాల దయాకర్, అనిత, సరిత, భవాణి, ఏపీఎంలు ధర్మేందర్, వేణు, గపాల్, ప్రేమ్, సుధాకర్, శ్రీనివాస్, మహేందర్, కిరణ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
O.S.No. 2912 of 2022 (New).
O.S.No. 669 of 2021 (Old).
Between:
Gaddam Shravan Kumar ...Plaintiff
And
Annamaneni Ramkishan Rao ...Defendant
To
Annamaneni Ramkishan Rao, S/o. Balaraju, Aged 63 years, Occu: Business, R/o. H.No. 3-2-79, Enugulagadda, Hanamkonda City & District.
NOTICE
Whereas the above named plaintiff has filed the above suit for relief of permanent injunction and the summons /notices in the above suit and I.A.s, sent to you were returned "UNSERVED" as you are not residing at the above address. The above suit and I.A.s are posted **on 14-02-2025 at 10.30 A.M.** for your appearance either in person or though a duly authorized advocate before the above court and to file the written statement / counter if any, failing which the matter would be heard and decided ex-parte.
//BY ORDER OF THE COURT//
**Sd/- Y.MANOHER RAO, Advocate**
H.No. 3-1-85/1, Kakatiya Colony, Hanamkonda.

## నగరంలో పొగాకు ఉత్పత్తుల పట్టివేత

గిర్మాజీపేట/ఖిలావరంగల్, జనవరి 7: వరంగల్ నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో మంగళవారం పొగాకు ఉత్పత్తులను పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. కరీమాబాద్ ఎస్‌ఆర్‌ఆర్‌తోటకు చెందిన అల్లాడి సాయిరాం, చకిలం నాగరాజు, భీమనాథ్ హరితేజ ఇండ్లలో ఇంతెజార్‌గంజ్ పోలీసులు తనిఖీలు చేసి రూ. 16,200 విలువైన పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, టాస్క్‌ఫోర్స్, మిల్స్‌కాలనీ పోలీసులు మిల్స్‌కాలనీలో వనిశెట్టి రవి(49) వద్ద రూ. 32,150 విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారణ కోసం ఇంతెజార్‌గంజ్, మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME & ADDRESS
★I, **BETHI SAMPATH** (old Name), R/O.H.No.2-65, Kondaparthy, Hanamkonda, Warangal, T.S. Have changed My Name & Address as **BETHI SAMPATH REDDY** (New-Name), R/o. H.No. 24-4-268/A/15, Darga Kazipet, Kazipet Mandal, Hanumakonda Dist. T.S. (New Address).
NTW-000

CHANGE OF NAME
I, **POLEPALLY SANTHOSH REDDY S/o NARAYANA REDDY** (New Name) R/o H.No. 9-44/6/1, Malkapur Village, Chilpur Mandal, Jangaon District-506145.TG. I have changed my name from **POLEPELLY SANTOSH REDDY** to **POLEPALLY SANTHOSH REDDY** Both Names are one and Same person.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED TELECALLERS
jobs Apply Now!
★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVES JOB LOCATION: HANAMKONDA, CONTACT: +91 9398286149.
NTW-7708

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# ప్రజావాణికి 88 దరఖాస్తులు

- అర్జీలను వెంటనే పరిష్కరించాలి
- ప్రజలకు నమ్మకం కలిగించాలి
- కలెక్టర్ సత్యశారద



కలెక్టరేట్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, జనవరి 7: కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణిలో 88 మంది వివిధ సమస్యలపై కలెక్టర్ సత్య శారదకు దరఖాస్తులు అందజేశారు. అత్యధికంగా 26 దరఖాస్తులు జడ్పీ సీఈవో సంబంధించినవి కాగా, రెవెన్యూ శాఖకు 18, కలెక్టరేట్ సూపరింటెండెంట్ 11, డీఈవోకు 8 ఫిర్యాదులు వచ్చాయి. ఫిబ్రవరి 15న సత్‌గురు సేవాలాల్ మహరాజ్ జయంతికి సెలవు ప్రకటించాలని గోర్‌సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ కిషన్‌నాయక్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ప్రతి నియోజకవర్గానికి రూ. 5 లక్షలు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. రాయపర్తి మండలం జగన్నాథపల్లికి చెందిన మచ్చ నీలమ్మ తన 20 గుంటల భూమిని మాజీ సర్పంచ్ గూడెల్లి శ్రీనివాస్, కందుకూరి నాగయ్య, రవి, మచ్చ చిన్నమారయ్య తదితరులు కబ్జా చేశారని వినతిపత్రంలో తెలిపారు. ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు అధికారులపై నమ్మకం కలిగేలా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

### బ్లాక్‌మెయిల్ చేసిన వ్యక్తి అరెస్ట్

గ్రీవెన్స్‌లో ఓ వ్యక్తి కలెక్టర్‌ను బ్లాక్‌మెయిల్ చేశాడు. తన పేరుమీద ఉన్న భూమి పట్టా కాకుండా ఇప్పటికే రెండుసార్లు రిజెక్టు చేశారని, ఇప్పుడు కూడా రిజెక్టు చేస్తే కలెక్టర్ పేరు రాసి ఆత్మహత్య చేసుకుంటానని అన్నాడు. దీంతో కలెక్టర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సుబేదారి ఎస్సై ఘటనా స్థలానికి చేరుకొని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### అదుపు తప్పి వాహనం బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

ఖానాపురం, జనవరి 7: కూలీలతో వెళ్తున్న వాహనం అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో ఇద్దరు కూలీలకు తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని చిలుకమ్మనగర్ శివారులో జరిగింది. ఎస్సై రఘుపతి కథనం ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన 18 మంది కూలీలు తుఫాన్ వాహనంలో ఖమ్మం జిల్లా జులూరుపాడులో మిర్చి ఏరడానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో చిలుకమ్మనగర్ శివారులోకి చేరుకోగానే వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గన్‌సీబాయ్, మేహన్‌కి తీవ్ర గాయాలయ్యాయి. మిగతా వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కొత్తగూడ పోలీసులు ఇద్దరిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. స్వల్పంగా గాయపడిన వారిని కొత్తగూడ పీహెచ్‌సీకి తరలించారు.

### స్వాతంత్ర్య సమరయోధుడి మృతి



వీరయ్య(ఫైల్)

గీసుగొండ, జనవరి 7: గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ పోతురాజుపల్లికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు బూర్గుల వీరయ్య(90) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఆయన మృతదేహానికి మండల నాయకులు, స్థానికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మంద బాబురావు, వీరమల్లు, శంకర్, రఘుపతి పాల్గొన్నారు.

### 'కాంగ్రెస్ గూండాల దాడిని ఖండిస్తున్నాం'

ఖిలావరంగల్, జనవరి 7: బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రజాపాలన.. కాస్త ప్రజా రోదనగా మారిందని విమర్శించారు. ప్రజల దృష్టిని మరల్చడానికే రేవంత్‌రెడ్డి సర్కారు రోజుకో నాటకం ఆడుతోందని ఎద్దేవా చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

గీసుగొండ, జనవరి 7: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏఐఎఫ్‌డీబ్ల్యూ కార్యదర్శి కనకం సంధ్య డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాయంలో మంగళవారం ఆర్ఐ సాంబయ్యను కలిసి వినతిపత్రం అందించారు. రేషన్ షాపుల ద్వారా ప్రజలకు 14 రకాల సరుకులు అందజేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. సంక్రాంతి పండుగకు సన్నబియ్యం అందించాలని కోరారు. మహాలక్ష్మీ పథకంలో ప్రతి పేద మహిళకు రూ. 2500 నగదు అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రేణుక, లలిత, జక్కు కోమల, సరిత, రమ, రాజమ్మ పాల్గొన్నారు.

### వాహనాలకు రిఫ్లెక్టింగ్ టేపు అతికింపు

కరీమాబాద్, జనవరి 7: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉర్సుగుట్ట వద్ద వరంగల్ ఆర్టీఏ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాలకు రిఫ్లెక్టింగ్ టేపు అతికింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐలు జయపాల్‌రెడ్డి, శోభన్ బాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మనందరి బాధ్యత అన్నారు. వాహనాలను సులువుగా గుర్తించేందుకు రిఫ్లెక్టింగ్ టేపు ఉపయోగపడుతుందన్నారు.

### తాళం వేసిన ఇంట్లో చోరీ.. బంగారం, నగదు అపహరణ

ఖానాపురం, జనవరి 7: తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన అశోక్‌నగర్‌లో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కల్లెపు వెంకటనారాయణగౌడ్ తన ఇంటికి తాళం వేసి భార్యతో కలిసి వారం రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా కురవిలో వ్యవసాయ పనుల కోసం వెళ్లాడు. శనివారం అతడి భార్య ఇంటికి వచ్చి చిట్టి డబ్బులు కట్టి మళ్లీ తిరిగి కురవికి వెళ్లింది. సోమవారం ఇంటి తలుపులు తీసి ఉండడాన్ని గమనించిన పక్కింటి వ్యక్తి వెంకటనారాయణగౌడ్‌కు ఫోన్ చేసి విషయం చెప్పాడు. వెంటనే అతడు అశోక్‌నగర్‌కు చేరుకొని ఇంట్లోకి వెళ్లి చూడగా.. బీరువాను తెరచి అందులో ఉన్న తులంన్నర బంగారం, 32 తులాల వెండి, రూ. 15 వేల నగదును అపహరించుకుపోయినట్లు గుర్తించాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దుగ్గొండి సీఐ సాయిరమణ దర్యాప్తు చేపట్టారు.

### 'నిత్యావసరాల ధరలు తగ్గించాలి'

పోచమ్మమైదాన్, జనవరి 7: ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, రేషన్ షాపుల్లో 14 రకాల వస్తువులు పంపిణీ చేయాలని, సంక్రాంతి పండుగకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య(ఐద్వా) నాయకులు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో వరంగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేశారు. అనంతరం వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రేమలత, లావణ్య శ్రీలత, సక్కుబాయి, లాస్య, చందన, రమ్య, దివ్య పాల్గొన్నారు.

### దుగ్గొండి పీహెచ్‌సీ తనిఖీ

దుగ్గొండి, జనవరి 7: క్షయవ్యాధి వ్యాక్సినేషన్‌ను సకాలంలో బాధితులకు వేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రలాస్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి గ్రామంలో సిబ్బందికి ఇచ్చిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

### కవి వాణిశ్రీకి 'అలిశెట్టి' పురస్కారం



పోచమ్మమైదాన్, జనవరి 7: తెలంగాణ అక్షర సూరీడు దివంగత అలిశెట్టి ప్రభాకర్ స్మారకార్థం రాష్ట్రస్థాయి అలిశెట్టి పురస్కారాన్ని ఓరుగల్లుకు చెందిన ప్రముఖ రచయిత్రి మాదారపు వాణిశ్రీకి ప్రకటించారు. అలిశెట్టి ప్రభాకర్ జయంతి సందర్భంగా ఈ నెల 11న జగిత్యాల జిల్లాకేంద్రంలోని కళాశ్రీ సాహితీ వేదికలో జరగనున్న కార్యక్రమంలో ఆమెకు అందించనున్నారు.

### పాఠశాలలే సామాజిక దేవాలయాలు



మాట్లాడుతున్న రవీందర్‌రావు

పర్వతగిరి, జనవరి 7: పాఠశాలలే సామాజిక దేవాలయాలు అని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవీందర్‌రావు అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శత శాతం ప్రాజెక్టులో భాగం గా హైస్కూల్ హెచ్‌ఎం పాక రమేశ్‌బాబు అధ్యక్షతన తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రవీందర్‌రావు హాజరై విద్యార్థులకు పలు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా వందేమాతరం ఫౌండేషన్ నిర్వహిస్తున్న శత శాతం ప్రాజెక్టులో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు బేస్‌లైన్ పరీక్ష నిర్వహించి, 15 మందిని లిటిల్ టీచర్స్‌గా నియమించి వారికి బ్యాడ్జీలు అందజేశారు. ఎంఈవో లింగారెడ్డి పాల్గొన్నారు.

## నకిలీ వైద్యుడి గుట్టురట్టు

- ఫిజియోథెరపీ చదివి రోగులకు వైద్యం
- పట్టుకున్న టీఎంసీ, ఐఎంఏ బృందం



నకిలీ వైద్యుడి నుంచి స్వాధీనం చేసుకున్న అధిక మోతాదు కలిగిన డ్రగ్స్, కాస్మొటిక్స్

వరంగల్‌చౌరస్తా, జనవరి 7: తెలంగాణ మెడికల్ కౌన్సిల్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో నకిలీ వైద్యుడి గుట్టు రట్టయ్యింది. మంగళవారం ఉర్సు, కరీమాబాద్ ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో ఫిజియోథెరపీ చదివి వైద్యం చేస్తున్న నకిలీ వైద్యుడిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పబ్లిక్ రిలేషన్ కమిటీ సభ్యుడు డాక్టర్ నరేశ్‌కుమార్ మాట్లాడుతూ ఉర్సు ప్రాంతంలో ఫిజియోథెరపీ చదివిన దిలీప్ తాను ఒక డాక్టర్‌ను, జనరల్ ప్రాక్టిషనర్‌ని అని ప్రచారం చేసుకుంటూ అర్హతలేకుండా, ఔషధ నియంత్రణ నిబంధనలు అతిక్రమించి వైద్యం చేస్తుండడంతో పట్టుకున్నామన్నారు. కనీసం ఫిజియోథెరపీ చేయడానికి కూడా ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే క్లినిక్ ఏర్పాటు చేసినట్లు గుర్తించామన్నారు. అతడి నుంచి అధిక మోతాదు కలిగిన మందులు స్వాధీనం చేసుకున్నామన్నారు. దిలీప్‌పై ఎన్‌ఎంసీ చట్టం 34, 54, డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ 1940 సెక్షన్ 18సీ ప్రకారం కేసు నమోదు చేయడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా డ్రగ్ కంట్రోలర్ అరవింద్‌కుమార్ తెలిపారు. ఈ తనిఖీల్లో డాక్టర్ అశోక్‌రెడ్డి, డాక్టర్ శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలోనే తండాల అభివృద్ధి



మాట్లాడుతున్న మచ్చిక నర్సయ్యగౌడ్

నర్సంపేట, జనవరి 7: బీఆర్ఎస్ హయాంలోనే మారుమూల తండాలు, గ్రామాలు ఎంతో అభివృద్ధి సాధించాయని పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్యగౌడ్ అన్నారు. మండలంలోని నాగుర్లపల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెచ్చిన నిధులకు నేడు కాంగ్రెస్ నేతలు కొబ్బరికాయలు కొట్టి పనులు చేపడుతున్నారని ఎద్దేవా చేశారు. నిధులు తామే తెచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే రూ. 34.50 కోట్ల నిధులతో నియోజకవర్గంలోని తండాల్లో బీటీ రోడ్లు వేసినట్లు గుర్తుచేశారు. ఇందులో భాగంగానే నాగుర్లపల్లి నుంచి పర్శనాయక్‌తండాకు బీటీరోడ్డు నిర్మాణానికి రూ. 2.50 కోట్లు మంజూరయ్యాయని స్పష్టం చేశారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ రాంలాల్, మురళి, జవ్వాజి కుమారస్వామి, గన్నోజు నందు ఉన్నారు.

## పెంచిన కూలీ రేట్ల జీవో విడుదల చేయాలి

### రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌నాయక్



నర్సంపేట: మాట్లాడుతున్న మోహన్‌నాయక్

నర్సంపేట/వర్ధన్నపేట, జనవరి 7: పెంచిన కూలీ రేట్ల జీవోను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌నాయక్ డిమాండ్ చేశారు. పట్టణంలో హమాలీలు చేపట్టిన సమ్మెకు మంగళవారం ఆయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. హమాలీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గతంలో ప్రకటించిన జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెలో సివిల్ సప్లయ్ హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు కొత్తగట్టు నర్సింగం, హమాలీ కార్మికులు బక్కెర కిశోర్, మిట్టపల్లి మహేందర్, రవి, కుమారస్వామి, ముద్రబోయిన మహేందర్, మల్లయ్య పాల్గొన్నారు. అలాగే, వర్ధన్నపేటలో చేపట్టిన హమాలీల నిరవధిక సమ్మెలో సీపీఐ వర్ధన్నపేట మండల కార్యదర్శి ఆరెల్లి రవి పాల్గొనారు. హమాలీ కార్మికుల సంక్షేమం కోసం విడుదల చేసిన జీవోలను వెంటనే అమలు చేసి డిమాండ్ చేశారు. సంఘం నాయకులు యాకూబ్, ఆరోగ్యం, నవాబ్, భిక్షపతి, సారయ్య, సాయిలు, పుష్ప, సుజాత, ప్రభాకర్ పాల్గొన్నారు.

## జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు సీపీ అభినందనలు

### మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం



విద్యార్థులను అభినందిస్తున్న సీపీ

సంగెం, జనవరి 7: సంగెం జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అభినందించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టిన విద్యార్థులు మంగళవారం హనుమకొండలో సీపీని కలిశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు డ్రాయింగ్ టీచర్ కుంటమల్ల ఈశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులు కె.శ్రీను, ఎన్.సిద్ధూ, జి.యశ్వంత్, పి.చరణ్, కె.రోహిత్, మధుకర్ అట్టముక్కలతో 'సే నో టు డ్రగ్స్' నినాదంతో పులి మస్కట్ తయారు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా నినాదాన్ని ఏర్పాటు చేశారు. వీటిని పరిశీలించిన సీపీ విద్యార్థులు, డ్రాయింగ్ మాస్టర్‌ను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఎంసీ మాజీ చైర్మన్ నీరటి నాగరాజు పాల్గొన్నారు.

## 'కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలి'




తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రాయపర్తి, జనవరి 7: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని బీజేపీ నాయకులు కోరారు. మంగళవారం తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం పార్టీ నాయకుడు కర్ర శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే రాష్ట్రంలోని బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు చిన్నాల వాసు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్‌గౌడ్, జిల్లా కార్యదర్శి వడ్లకొండ రవి, రాపాక ప్రశాంత్‌కుమార్, మంచాల సుమన్, గోరంట్ల ప్రభాకర్, నిమ్మల అనిల్‌కుమార్, జక్కుల సందీప్, రాసాల రాకేశ్, భాస్కర్, రాకేశ్ పాల్గొన్నారు.

## మొసళ్లకు జియోట్యాగింగ్

### పాకాల సరస్సు వద్ద జీఎస్ఐ అధికారుల సర్వే



పాకాల సరస్సు వద్ద అటవీ సిబ్బందితో మాట్లాడుతున్న జీఎస్ఐ అధికారులు

ఖానాపురం, జనవరి 7 : వరంగల్ జిల్లా ఖానాపురం మండలం పాకాల సరస్సులోని మొసళ్లను గుర్తించి వాటికి జియోట్యాగింగ్ చేసేందుకు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) అధికారులు మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎస్ఐ అధికారులు డాక్టర్ ప్రత్యూష్, డాక్టర్ ఎస్ఎస్ జాదవ్ స్థానిక అటవీ అధికారుల సహకారంతో పాకాల సరస్సు చుట్టూ తిరిగి మొసళ్ల సంచారం ఎక్కడ ఉంటుందనేది పరిశీలించారు. మొసళ్లు ఎక్కడెక్కడ కనిపిస్తాయో పర్యాటకులు, అటవీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వానికి త్వరలోనే నివేదికను అందజేస్తామన్నారు. మరో నెలరోజుల్లో మొసళ్లను పట్టే నిపుణులతో పాకాలకు వచ్చి జియోట్యాగింగ్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## 'ఇందిరమ్మ' జాబితాలో పేర్లు రాలేదు



కమిషనర్‌కు పేర్లు రానివారి జాబితాను అందజేస్తున్న కార్పొరేటర్ రవి

వరంగల్, జనవరి 7: ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నా ప్రస్తుత ఇందిరమ్మ ఇళ్ల సర్వే జాబితాలో చాలామంది పేర్లు రాలేదని బీఆర్ఎస్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం ఆయన గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను కలిసి సుమారు 200 మంది పేర్లతో కూడిన జాబితాను అందజేశారు. ఒక్క డివిజన్‌లోనే వందల మంది పేర్లు గల్లంతయ్యాయని రవి తెలిపారు. స్పందించిన కమిషనర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

### ఆవుకు పునర్జన్మనిచ్చిన మెడికోలు

వరంగల్‌చౌరస్తా, జనవరి 7: కేఎంసీ వైద్య విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. ప్రసవ వేదనతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆవుకు వైద్య సేవలు అందించి పునర్జన్మనిచ్చారు. మంగళవారం సాయంత్రం కళాశాల ఆవరణలోని చెట్ల పొదల్లో ఆవు అరుపులు విన్న ద్వితీయ సంవత్సరం వైద్య విద్యార్థులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆవు ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే తమకు పరిచయం ఉన్న వెటర్నరీ వైద్యుడికి వీడియో కాల్ ద్వారా పరిస్థితిని వివరించారు. అనంతరం డాక్టర్ సలహాలు పాటిస్తూ ప్రసవం చేసి ఆవు ప్రాణాలు కాపాడారు. దీంతో మెడికోలను అభినందించారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సాంబశివరావు

### హెచ్‌ఎంపీవీ వైరస్ ప్రమాదకరం కాదు

#### డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు

ఖిలావరంగల్, జనవరి 7: కొత్తగా వచ్చిన హెచ్‌ఎంపీవీ వైరస్ ప్రమాదకరం కాదని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు అన్నారు. పుప్పాలగుట్టలోని యూపీహెచ్‌సీలో మంగళవారం జరిగిన ఆశ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైరస్ సోకితే సాధారణ జలుబు, జ్వరం లక్షణాలు ఉంటాయన్నారు. ప్రజలు భయపడకుండా మాస్క్ ధరించాలన్నారు. అలాగే, ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డెమో అనిల్‌కుమార్, వైద్యాధికారి డాక్టర్ దిలీప్ పాల్గొన్నారు.



బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దొంతి

### బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నర్సంపేట, జనవరి 7: మండలంలోని నాగుర్లపల్లిలో నాగుర్లపల్లి-పర్శనాయక్‌తండా బీటీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇదే గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రూ. 3.50 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను దొంతి ప్రారంభించారు. అలాగే, సంచార చేపల వంటకాల అమ్మకాల వాహనాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్డీవో కౌసల్యాదేవి, డీఎఫ్‌వో సత్యానాగరాణి, డీఆర్వో విజయలక్ష్మి, ఏపీడీ రేణుకాదేవి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఏపీఎంలు కుందేళ్ల మహేందర్, గీతారాణి, పాలకవర్గ సభ్యులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### 'ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి'

నర్సంపేట, జనవరి 7: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ఆస్పత్రులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓపీ, అనస్థీషియా ఫీజుల పెంపు ఆలోచనను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ఆస్పత్రుల ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, ఇప్ప సతీశ్, ఫరిదా, వజ్జంతి విజయ, స్వప్న, నాగమణి, నర్సింహరాములు, యాకయ్య పాల్గొన్నారు.

### నిర్వాసితులందరికీ మేలు చేసేందుకు కృషి

రాయపర్తి, జనవరి 7: మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణంతో సర్వం కోల్పోయిన భూ నిర్వాసితులందరికీ మేలు చేసేందుకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతో కృషి చేయనున్నట్లు భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎన్.రవి అన్నారు. మొరిపిరాలకు చెందిన బాధితులకు శివరామపురం(ఆర్‌అండ్‌ఆర్ కాలనీ)లో ఇండ్ల నిర్మాణాల కోసం ప్రతిపాదిత స్థలాన్ని మంగళవారం ఆయన వరంగల్ ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

### కృష్ణాకాలనీ హైస్కూల్‌కు అవార్డు

గిర్మాజీపేట, జనవరి 7: రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి 2024 సంవత్సరానికి ఉత్తమ ఫలితాలు, మెరుగైన పనితనం సాధించిన ప్రభుత్వ/ప్రైవేట్ పాఠశాలలను హైబిజ్- టీవీ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వరంగల్ స్టేషన్‌రోడ్‌లోని కృష్ణాకాలనీ హైస్కూల్ ఎంపికైంది. మంగళవారం హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన వేడుకలో హెచ్‌ఎం అశోక్‌కుమార్ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్, రాధాకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు సందీప్‌కుమార్, డాక్టర్ మస్నా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### సీపీని కలిసిన ఎంఐఏ నూతన కమిటీ

సుబేదారి, జనవరి 7: ఐఎంఏ వరంగల్ విభాగం నూతన కమిటీ మంగళవారం సీపీ అంబర్ కిశోర్‌ఝాను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆయనకు పూలమొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం నకిలీ వైద్యులపై ఐఎంఏ, తెలంగాణ వైద్య మండలి చేస్తున్న తనిఖీలకు సహకరించాలని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కె.నాగార్జునరెడ్డి కోరారు. ఉపాధ్యక్షుడు వి.నరేశ్‌కుమార్, దిలీప్, అభిలాష్ ఉన్నారు.

### అవార్డు అందుకున్న పేరిణి రంజిత్‌కుమార్



అవార్డు అందుకుంటున్న రంజిత్‌కుమార్

పోచమ్మమైదాన్, జనవరి 7: కొత్తవాడకు చెందిన పేరిణి నాట్యాచార్యులు, నృత్య తపస్వి గజ్జెల రంజిత్‌కుమార్ సింగిడిస్ డిస్టింగ్యుష్ట్ అవార్డు అందుకున్నారు. డాక్టర్ విశ్వకర్మ డైరెక్టర్ సింగిడి కల్చర్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో అవార్డు అందజేశారు. తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య పుంజాల, తెలుగు యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ టి.గౌరీశంకర్ చేతులమీదుగా రంజిత్‌కుమార్‌ను సత్కరించారు.